

మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా శ్రీహరి రాజు

కామారెడ్డి టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1న మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న సుజాత పాల్వంచ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లా. టీపీవో గిరిధర్‌కు ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. కొద్దిరోజులకు కామారెడ్డి మున్సిపల్ డీఈ వేణుగోపాల్‌కు బాధ్యతలు అప్పగించారు. తాజాగా శ్రీహరిరాజుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పూర్తిస్థాయి కమిషనర్ వచ్చే వరకు శ్రీహరిరాజు బాధ్యతలు నిర్వహించనున్నారు.



యాసంగిలోనైనా.. రైతుభరోసా అందేనా?

- జిల్లాలో ముగిసిన వానాకాలం సీజన్ సాగు
- మొదలైన యాసంగి సాగు
- పెట్టుబడి సాయం ప్రకటించని రాష్ట్ర ప్రభుత్వం
- రైతులకు భారంగా మారుతున్న పంటల సాగు
- జిల్లావ్యాప్తంగా ఈ దఫా యాసంగిలో 3.90 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగయ్యే అవకాశం

కామారెడ్డి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం సీజన్ ముగిసింది. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి అమ్ముతున్నారు. యాసంగి సీజన్ రానే వచ్చేసింది. అయినా ప్రభుత్వం రైతు భరోసాపై స్పష్టత ఇవ్వడం లేదు. కనీసం ఈ సీజన్‌లోనైనా పెట్టుబడి సాయం అందుతుందా? అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం 2018 వానాకాలం సీజన్ నుంచి 2023 యాసంగి వరకు వరుసగా. 12 సార్లు పెట్టుబడి సాయం అందించింది. అంతేకాకుండా సీజన్ ప్రారంభానికి ముందే రైతుబంధు ఇవ్వడంతో రైతులు సకాలంలో విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసుకనే వారంటున్నారు. అదేవిధంగా 2023 వరకు జిల్లాలో సుమారు 2లక్షల మంది రైతుల కు రూ.కోట్లలో రైతుబంధు రూపంలో గత ప్రభుత్వం అందించింది. చివరగా 2023-24 యాసంగి సీజన్‌లోనూ 3,15,994 లక్షల మంది రైతులకు రూ.261.84 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది.

3.90 లక్షల ఎకరాల్లో పంటల సాగు!

ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 3,90,424 ఎకరాలలో వివిధ పంటలు సాగయ్యే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో వరి 2,36,278 ఎకరాలలో, మొక్కజొన్న 43,173 ఎకరాలలో, శనగ 57,801 ఎకరాలలో, జొన్న 40,082 ఎకరాలలో, పొద్దుతిరుగుడు 5,706 ఎకరాలలో, వేరుశనగ 1,117 ఎకరాలలో, గోధుమలు 2,810 ఎకరాలలో, పెసర్లు 180 ఎకరాలలో, మినుములు 557 ఎకరాలలో, తెల్లకుసుమలు 880 ఎకరాలలో, నల్లకుసుమలు 1692 ఎకరాలలో, నువ్వులు 1110 ఎకరాలలో, ఇతర పంటలు ఏడు వేల ఎకరాలలో సాగవుతాయని సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. అలాగే ఈ సీజన్‌లో జిల్లాలో అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న, శనగ పంటలు సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే బీర్కూర్, నస్రూళ్లబాద్, బాన్సువాడ, బిచ్కుందతో పాటు తదితర మండలాల్లో యాసంగి పంటల సాగులో రైతులు నిమగ్నమయ్యారు.


రైతు భరోసాపై స్పష్టత కరువు

గత ఏడాది డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా ప్రతి ఏడాది ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా.. పెట్టుబడి సాయంపై స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికే వానాకాలం సీజన్ గడిచిపోయింది. యాసంగి సీజన్ రానే వచ్చింది. వ్యవసాయశాఖ అధికారులు సాగు అంచనా సైతం ఖరారు చేశారు. యాసంగిలో వివిధ పంటలు సాగవుతాయని ప్రణాళిక రూపొందించారు. కానీ పెట్టుబడి సాయానికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదంటున్నారు. వానాకాలంలో ఎలాగో ఇవ్వలేదని.. కనీసం యాసంగిలోనైనా పెట్టుబడి సాయం అందుతుందా? లేదా? అంటూ రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో 12 సార్లు పెట్టుబడి సాయం

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు పెట్టుబడి కష్టాలను తీర్చేందుకు 2018లో రైతు బంధు పథకాన్ని గత ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. మొదట రూ.4 వేల చొప్పున ఎకరానికి అందజేస్తూ వచ్చారు. అయితే, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాన రూ.5 వేల చొప్పున రెండు పంటలకు కలిపి ఏడాదికి రూ.10 వేలు రైతు బంధు సాయాన్ని రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుంది. 2018-19లో వానాకాలం సీజన్‌లో 2.43 లక్షల మంది రైతులకు గాను రూ.196.57 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది. యాసంగిలో 2.33 లక్షల మందికి గాను రూ.197.79 కోట్లు, 2019-20లో వానాకాలం సీజన్‌లో 2.41 లక్షల మంది రైతులకు గాను రూ.252.76 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది. యాసంగిలో

(తరువాయి 8వ పేజీలో...)





సమావేశంలో పాల్గొన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, (ఇన్‌సెట్ మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ)

పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేయాలి

- నెలవారి సమీక్షా సమావేశంలో ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేయాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. ప్రతీ అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్,స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని తెలిపారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. కమ్యూనిటి పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సీసీ టీవీల యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ.. ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మురళీ, తదితరులు పాల్గొన్నారు.

దేవునిపల్లి పాఠశాలలో జిల్లాస్థాయి మధ్యాహ్న భోజన పోటీలు

కామారెడ్డి టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా స్థాయి మధ్యాహ్న భోజన పోటీలు నిర్వహించినట్లు డీఈవో రాజు తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఒక్కొక్కరు చొప్పున మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొని వంటలు చేశారని తెలిపారు. పోటీలలో ప్రథమ బహుమతి కింద గాంధారి మండలానికి చెందిన వారు సాధించగా.. వారికి రూ.1500, ద్వితీయ బహుమతి భిక్కనూర్ మండలం వారు సాధించగా.. వారికి రూ.వెయ్యి, అలాగే తృతీయ బహుమతి మాచారెడ్డి మండలం వారు సాధించగా.. వారికి రూ.500లను అందించామని ఆయన ఈ సందరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ కృష్ణచైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, ఎన్‌జీవో ప్రతినిధి రవి, ఉపాధ్యాయులు భవాని, లక్ష్మణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



భోజనాలను రుచి చూస్తున్న డీఈవో రాజు

జిల్లాలో పూర్తయిన ఇంటింటి సర్వే

- మిగిలింది డాటా ఎంట్రీ మాత్రమే..
- 3.01లక్షల కుటుంబాల్లో పూర్తయిన సర్వే
- జిల్లాలో మొత్తం 3.02 కుటుంబాల గుర్తింపు
- ఇంకా వెయ్యి కుటుంబాల్లో మాత్రమే చేయాల్సిన సర్వే
- 14 మండలాల్లో వంద శాతం సర్వే నమోదు
- డాటా ఎంట్రీకి మొత్తం1200 లాగిన్‌లు

కామారెడ్డి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల,సమగ్ర సర్వే జిల్లాలో దాదాపు ముగిసింది. ఇప్పటికే సర్వే ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 25 మండలాల్లో 535 గ్రామపంచాయతీలలో ఎన్యూమరేటర్లు సర్వేను పూర్తి చేశారు.ఈ నెల 9 న ప్రారంభమైన సర్వే సోమవారంతో ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 3,00,2135 కుటుంబాలు ఉండగా 3,00,1135 కుటుంబాల్లో సర్వే నివాసగృహాలకు సర్వే చేశారు. ఇక 1000 ఇండ్లు మాత్రమే మిగిలి ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.అవికూడా ఇంటికి తాళాలు వేసిన వారేనని వారి వద్ద సర్వే పూర్తిచేస్తామని అధికారులు చెబుతున్నారు.

14 మండలాల్లో వందశాతం సర్వే పూర్తి

జిల్లాలో సుమారు 17 రోజుల పాటు నిర్వహించిన ఇంటింటి సర్వే దాదాపు పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా 99శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 14 మండలాల్లో 100శాతం సర్వే పూర్తయింది. మద్నూర్,భిక్కనూర్,ఎల్లారెడ్డి,సదాశివనగర్, రామారెడ్డి,మాచారెడ్డి,నిజాంసాగర్, దోమకొండ,పల్వంచ,మహ్మద్‌నగర్,బీర్కూర్,తాడ్వాయి,బీబీపేట మండలాల్లో నూటికి నూరు శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. కొన్నికొన్ని గ్రామాలలో సర్వే సమయంలో ఎన్యూమరేటర్లు వెళ్లినప్పుడు ఇండ్లకు తాళాలు ఉన్న కుటుంబాలు మాత్రమే మిగిపోయాయి. సర్వే వివరాలు నమోదుచేసుకుని కుటుంబాల వారు గ్రామపంచాయతీలలో లేదా ఎన్యూమరేటర్లకు అందించాల్సి ఉంటుంది.

ప్రత్యేక కేంద్రాల్లో మొదలైన డాటా ఎంట్రీ

గ్రామాలు, వార్డుల్లో ఎన్యూమరేటర్లు పూర్తిచేసిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసేందుకు మండల కేంద్రాల్లో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపాలిటిలలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఇందుకు అవసరమైన కంప్యూటర్‌లు ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు.మొత్తం 1200ల లాగిన్‌లు తీసుకుని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేస్తున్నారు. ఇప్పటికే ఈ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెలఖరు వరకు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ చేయాల్సి ఉంది. ఎస్ఈ,ఈపీసీ సర్వే అనే సాఫ్ట్‌వేర్‌లో డాటా ఎంట్రిని నిర్వహిస్తున్నారు. ఒక్కో ఆపరేటర్ రోజుకు కనీసం 25 కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేయాల్సి ఉంటుంది. సర్వే వివరాలను నమోదుచేసిన ఉద్యోగులే డాటా ఎంట్రి చేస్తే తప్పులు దొర్లకుండా ఉంటాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

సమగ్ర సర్వే పనులు పూర్తిచేయాలి

- 'ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డిటౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, అలాగే పూర్తి చేసిన డాటాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. సమగ్ర ఇంటింటి సర్వే పూర్తిచేసి డేటాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా ఎన్యుమరేటర్ల సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నభోజనపథకం, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజన సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా,మండల స్థాయి అధికారులను ప్రతి ఒక వసతి గృహానికి ఇంచార్జ్‌గా నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వివరాలు గ్రూప్‌లో పోస్టు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్‌నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

భక్తిశ్రద్ధలతో వీరభద్రస్వామి కల్యాణం

- అగ్నిగుండంలో నడిచిన భక్తులు
- చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన ప్రజలు
- మద్నూర్‌లో కొనసాగుతున్న స్వామివారి ఉత్సవాలు

మద్నూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ఆనవాయితీగా ప్రతీ ఏడాదిలాగే ఈ ఏడు వీరభద్రకాళి కల్యాణోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న స్వామివారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా మొదటి రోజు పందిరి వేయడం పసుపు పూయడం, రెండవ రోజు సాయంత్రం భద్రకాళి వీరభద్రేశ్వర స్వామి, కల్యాణం, అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సోమవారం తెల్లవారు జామున ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండం ఏర్పాటు చేశారు. భక్తులు, గ్రామస్థులు చుట్టూపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అగ్ని గుండంలో నడిచారు. అనంతరం వీరభద్ర ఆలయం నుంచి పల్లకీ ఊరేగింపును పాత బస్టాండ్‌లోని హనుమాన్ ఆలయం వరకు కొనసాగించారు. ఈ ఆచార, సంప్రదాయాలను వంశ పారంపర్యంగా కొనసాగిస్తూ వస్తున్నామని ఆలయ పూజారులు సంగాయప్ప, శివప్పలు తెలిపారు. భక్తులు ఓరి నా కోరికలు తీర్చే వీరభద్రేశ్వరునికి వేలాది మంది భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. కాగా, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో చిన్నా, పెద్ద వారు నడిచి తమ భక్తిని చాటుకున్నారు.

ఉత్సవాల్లో భాగంగా మూడో రోజున అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు





గుడిమెట్ సమీపంలో మొరం తవ్వకాలు చేస్తున్న దృశ్యం

అర్ధరాత్రి మొరం తవ్వకాలు

- గాంధారి మండలంలో విచ్చలవిడిగా మొరం దందా
- మొరంకు డిమాండ్ పెరగడమే కారణం
- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు

7 లో

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,నవంబరు25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6వేల పింఛన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ అన్నారు. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.6వేల పింఛన్ అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రంగంలో 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్.నసీర్, నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు సాయిలు, రాకేష్ శర్మ, సాయమ్మ, శ్రీనివాస్, చింటు, పోశవ్వ, సావిత్రి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

నందిపేట, నవంబరు25: మండల కేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనారు. వీరు మంచిర్యాల జిల్లాలో జరిగే పోటీల్లో తలపడనున్నారు. ఇటీవల నిజామాబాద్ పట్టణంలోని నాగారాం స్టేడియంలో జరిగిన కిడ్స్ అథ్లెటిక్స్ అండర్ 8,10,12 విభాగాల్లో గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 8 విభాగంలో 50 మీటర్ల పరుగు పందెం, అలాగే స్టాండింగ్ జంప్‌లో జి చరణ్ తేజ్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే జావెలిన్ త్రోలో బి హర్షిత గోల్డ్ మెడల్, ఎం లక్ష్మణ రెడ్డి సిల్వర్ మెడల్ సాధించారు. అంతే కాకుండా అండర్ 10 బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో సిహెచ్ హర్షిణి సిల్వర్ మెడల్, అండర్ 12 బాలుర విభాగంలో షాట్‌పుట్‌లో ఎస్ సుదస్స్ ఒకటవ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ అందుకున్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవి కిరణ్,వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్, నవీన్, ఉపాధ్యా యులు అభినందించారు.

కాన్వకేషన్‌లో అవకాశం ఇవ్వాలి

● టీయూ వీసీకి వినతి పత్రం అందజేసిన పీహెచ్‌డీప్రతినిధులు

డిచ్‌పల్లి, నవంబరు 25 తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించే కాన్వకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికి ఆవకాశం కల్పించాలని పీహెచ్‌డీ ప్రతినిధులు సోమవారం టీయూ వీసీ యాదగిరిరావుకు వినతి పత్రం అందజేశారు. 2013 నుంచి 2023 వరకు అకాడమీ క్లియర్ అయిన వాళ్లకు మాత్రమే కాన్వకేషన్ లో ఆవకాశం ఇస్తామని చెబుతున్నారని 2024లో పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి కూడా కాన్వకేషన్‌లో ఆవకాశం కల్పించాలని వారు వీసీ ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అసోసియేసన్ ప్రతినిధులు డాక్టర్ సరిత, డా.సత్యం, డా.రమేశ్, డా.సతీశ్ పాల్గొన్నారు.

మానవ హక్కుల వేదిక నూతన జిల్లా కమిటీ ఎన్నిక

బోధన్‌రూరల్,నవంబరు25(ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల వేదిక నూతన జిల్లా కమిటీని సోమవారం బోధన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బోధన్‌లోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి సమావేశం మందిరంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గడ్డం గంగులు, ఉపాధ్యక్షులుగా ఎండీ.అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా పిట్ల సరిత, జీ.రమేష్, సహాయ కార్యదర్శులుగా వేములపల్లి అరుణ, రేఖ, ఎస్.జగన్, కోశాధికారిగా ఆకుల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా మీన సహని, అరుణ్ కుమార్, మారుతి, శ్రీనివాస్, అన్వేష్, పోచన్న, రామాగౌడ్, కృష్ణ, తదితరులు ఎన్నికయ్యారు.

మూడు లారీల ఇసుక పట్టివేత

మోర్తాడ్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): మోర్తాడ్‌లో ఆదివారం రాత్రి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను పట్టుకున్నామని ఎస్సై విక్రం తెలిపారు. జిల్లా మైన్స్ మినరల్ డిపార్ట్‌మెంట్ అధికారులకు సమాచారం అందించామని ఎస్సై తెలిపారు.

సిద్ధుల గుట్టపై సిద్ధేశ్వరుడికి ప్రత్యేక పూజలు


సిద్దులగుట్టపై పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

పెర్కిట్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై కార్తికమాసం పురస్కరించుకొని సోమవారం ఉదయం మహిళలు అధిక సంఖ్యలో హాజరై శివాలయంలోని సిద్దేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండి ప్రమిదలతో దీ పాలు వెలిగించి ఆలయ పూజరికి దీపదానం చేశారు. ఈనెల 29న శుక్రవారం నవనాథ సిద్దు లగుట్ట ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సప్తహారతి, గిరి రథోత్సవ కార్యక్రమంలో సాయంత్రం 4గంటలకు సిద్దులగుట్ట ఎల్లమ్మ ఆలయం నుంచి ప్రారంభమై గుట్ట చుట్టు గిరిప్రదిక్షణ చేసి ఎల్లమ్మ ఆలయం వద్దనే ముగింపు అవుతుందని, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య చరణ్‌రెడ్డి, బోండ్ల ఆనంద్, బట్టు శంకర్, ప్రశాంత్‌గౌడ్, సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

బోధన్‌రూరల్,నవంబరు25(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ శివారులోని రవి గార్డెన్ నుండి రాయకూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో అమ్దాపూర్ గ్రామానికి చెందిన సతీష్ గౌడ్(36)అనే వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి బోధన్ నుండి రాయకూర్‌కు వెళ్తున్న ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులకు ఎదురుగా వస్తున్న వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయన్నారు. ఈఘటనలో సతీష్ గౌడ్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు.

మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు

● ఐకేపీ జిల్లా పామ్ విభాగం డీపీఎం మారుతి

కమ్మర్‌పల్లి, నవంబరు 25: రైతుల శ్రేయస్సు కోసమే మహిళా రైతుఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుచేయియడం జరిగిందని ఐకేపీ జిల్లా పామ్ విభాగం డీపీఎం మారుతి అన్నారు. సోమవారం మండల రైతువేదికలో మండల ఉత్పత్తిదారుల సంఘాల ద్వార కలిగే ప్రయోజనాలపై అవగాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల్కొండ నియోజవర్గం పరిధిలో శ్రీరాంసాగర్ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ రిజిస్టర్ చేయడం జరిగిందని దానిక అనుబంధంగా అన్ని మండలాలలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో శ్రీరాం సాగర్ రైతు ఉత్పత్తిదారుల కంపెని బాల్కొండ నియోజకవర్గం అధ్యక్షురాలు గంగమణి, డైరెక్టర్ గంగమ్మ, మండల సమాఖ్య కమ్మర్‌పల్లి అధ్యక్షురాలు రోజారాణి, కార్యదర్శి వాసవి,అన్ని గ్రామాల నుంచి మహిళ రైతుల ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు, గ్రామ సమాఖ్య అధ్యక్షుడు, ఫుడ్ ప్రాసెసింగ్ మినీ యూనిట్స్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పాలెంలో ఘనంగా లక్ష దీపోత్సవం

● శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి కల్యాణం

మోర్తాడ్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. వేద జ్యోతిష్య పండితుడు, రాష్ట్ర స్వర్ణనంది అవార్డు గ్రహీత సహసం రంజిత్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం లక్ష దీపోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. లక్ష దీపోత్సవ కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు దీపోత్సవంలో పాల్గొన్నారు. ఈ అద్భుతమైన కార్యక్రమంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి కళ్యాణం, అన్నపూర్ణసమేత మహాదేవస్వామి కళ్యాణం, లక్ష దీపోత్సవం, గ్రామ కమిటీ, భక్తుల సహకారంతో దీపోత్సవం అనంతరం అన్నదానంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

జంబిహన్మాన్‌లో అయ్యప్పస్వాములకు బిక్ష ప్రారంభం

పెర్కిట్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జంబి హన్మాన్ ఆలయ ఆవరణలో అయ్యప్పసేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వాములకు 41రోజుల పాటు బిక్ష కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. 41రోజుల పాటు స్వాములకు బిక్షను ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నిమ్మల నగేష్‌శర్మ, అయ్యప్పస్వామి సేవ సమితి అధ్యక్షుడు పెంట జలందర్, చేపూర్ ధనుంజయ్, జనార్ధన్‌గౌడ్,ధన్‌పాల్ శివచరణ్, మీసాల మహేష్, పలువురు గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

వంతెన లేక తండా వాసుల తంటాలు

● గత ప్రభుత్వంలో వంతెన నిర్మించడంలో పాలకులు విఫలం
● పట్టించుకోని పాలకులు
● ఇబ్బందుల్లో తండా వాసులు



వంతెన లేక నీటిలో నుంచి ప్రయాణిస్తున్న జంగిలోడి తండా గిరిజన యువకులు

సిరికొండ నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) బీఆర్ఎస్ పదేళ్లలో పాలనలో రోడ్డు నిర్మించి వది లేసిన సర్కార్ వాగుపై వంతెన నిర్మాణం చేయక పోవడం వల్ల జంగిలోడి తండాకు చెందిన గిరిజనులు వర్షాకాలంలో అనేక అవస్థలు పడుతున్నారు. సిరికొండ మండలం జంగిలోడి తండా పంచాయతీకి చెందిన గిరిజనులు తండా దాటి బయటికి రావాలన్న ఈవాగును దాటి వెల్లక తప్పదు. 250కి పైగా జనాభా ఉండే ఈ తండాలో వర్షాలు కురిస్తే చాలు వాగులో నీటీ ప్రవాహం పెరుగుతుంది. దీంతో తండాకు చెందిన ప్రజలెవరు బయటికి వెల్లలేని దుస్థితి నెలకొంటుంది. ఏదుళ్ల చెరువు నిండగానే నీళ్లు ఏటు వెళ్లకుండా స్థిరంగా నిలిచిపోతాయి. అప్పుడే తండాకు చెందిన ప్రజలకు ఇబ్బందులు, కష్టాలు మొదలవుతాయి.. విద్యాభ్యాసం చేసే విద్యార్థులు మాత్రం పాఠశాలకు వెళ్లడానికి జం కుతుంటారు. మహిళల పరిస్థితి మరి దారు ణంగా ఉంటుంది. బయటి ప్రపంచంతో దా దాపు సంబంధాలు దెబ్బతిం టాయి. యువ కులు ద్విచక్ర వాహనలపై వెళ్లాంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వాగులో నుంచి వాహనాలు దాటించాలంటే అందులో పడిపోయిన సంఘటనలు ఉన్నాయని గిరిజ నులు చెపుతున్నారు. వాగుపారితే పా ఠశాల బంద్.. వర్షాలు కురిసి వాగు పారితే పాఠశాలకు సెలువు ప్రకటించడమే .ఎం దుకంటే వాగులు పారితే ఉపాధ్యాయులు రారు.ఇక్కడ సుమారు 25 నుంచి 30 మం ది పిల్లలు ఉంటారని గిరిజన యువకు డొకరు చెప్పారు. బయటికి వెళ్లి చదువు చదువుకునే వారు కూడ వాగు పారుతే చదువుకోవడానికి వెళ్లారని చెపుతున్నారు. పదేళ్ల పాలనలో రావుట్ల నుంచి తండా సమీపం వరకు తారు రోడ్డు నిర్మాంచిన ప్రభుత్వం సుమారు అర కిలోమీటరు వరకు రోడ్డు నిర్మాణ పనులు నిలపివేశారు. మధ్యలో వాగుపై వంతెన నిర్మాణం సైతం నిలిచిపోయింది. అటవీ శా ఖ అధికారుల అడ్డు పడడం వల్ల వంతెన, రోడ్డు నిర్మాణ పనులను నిలిపి వేశార ని స్థానికులు చెపు తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అధికారులు, ప్రజాప్రతినిధులకుఎన్ని సార్లు మొర పెట్టుకున్న వంతెన,ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పను లను పూర్తి చేయించ లేక పోయారని తండాకు చెందిన యువ కులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలోనైన వంతెన నిర్మాణం జరిగేనా? రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గిరిజనులకు ఎలాగైన ఈసారి వంతెన నిర్మాణం జరుగుతుం దని నమ్మకం పెంచుకున్నారు. గత పదేళ్ల నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోన్న జంగిలోడి తండాకు చెందిన గిరిజనులు ఈసారి కచ్చింతగా ఆగిపోయిన రోడ్డు, వాగుపై వంతెన నిర్మాణం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధి కారుల అను మతిని ఇప్పించి రోడ్డు పను లను, వంతెన నిర్మాణ పనులకు నిదు లు మంజూరు చేయించి పనులు చేయిం చాల ని ఎమ్మెల్యేడాక్టర్ భూపతిరెడ్డిని జంగిలోడి తండాకు చెందిన గిరిజనులు కోరుతున్నారు.

వివాదాస్పద స్థలానికి కంచె ఏర్పాటు

● రెవెన్యూ ఆధీనంలోకి 2.09 ఎకరాలు


నందిపేటలోని వివాదాస్పద స్థలం వద్ద పహరా కాస్తున్న పోలీసులు

నందిపేట, నవంబరు25: మండల కేంద్రంలోని సర్వే నెంబరు 686/4లోని రెండు ఎకరాల 9 గుంటల భూమి చుట్టూ సోమవారం పోలీసు పహరా మధ్య రెవెన్యూ అధికారులు కంచె ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి చెందిన భూమి అని రెవెన్యూ అధికారులు గత కొన్ని సంవత్సరాల నుంచి భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేసి బోర్డులు పెడుతున్నారు. కొందరు ఆఖతాయిలు కంచెను తొలగించి, బోర్డులను తిప్పేసి అందులో వాహనాలను నిలుపుతున్నారు. అంతే కాకుండా కొందరు కొన్ని అవసరాలకు వాడుకుంటున్నారు. ఇటీవల నవీపేటకు చెందిన రేష్మా బేగం, ఆయన భర్త సాజిద్‌లు సర్వే నెంబరు 686/4లోని 2.09ఎకరాల భూమి మాదంటు బ్లేడు ట్రాక్టర్, ప్రొక్లెయినర్‌తో చదును చేయించారు. అంతే కాకుండా అద్దె కూలీలతో రభస చేయించారు. విషయం తెలుసుకున్న గ్రామా భివృద్ధి కమిటీ సభ్యులు పనులను అడ్డుకున్నారు. వారిని వారించారు. తోపులాట జరగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆకతాయిలను, అద్దె కూలీలను చదర కొట్టారు. దీనికి స్పందిచిన మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది కూలీలతో కంచె ఏర్పాటు చేయించారు. ఎస్ఐ ఏ.హరిబాబు పర్యవేక్షణలో సిబ్బంది పహర కాశారు. సర్వే నెంబరు 686/4లో ఎటువంటి పనులు చేపట్టరాదని, కనీసంలో అందులో వాహనాలను నిలిపిన సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు.

జిల్లా అంతటా ప్రభుత్వ వసతి గృహాల తనిఖీలు

● విద్యార్థులతో కలిసి భోజనాలు చేసిన అధికారులు ● వాష్‌రూంలు, టాయిలెట్ గదులు ప్రతీ రోజు శుభ్రపరుచే ఏర్పాట్లు చేయాలి ● హాస్టళ్లను తనిఖీలు చేసిన అధికారులు


బోధన్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు


చీమన్‌పల్లిలో..


కోటగిరిలో రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్

బోధన్‌రూరల్,నవంబరు25(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమత, ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ వినీత్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్యలు తనిఖీ చేశారు. భోజనాల నిర్వహణను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాండుఫారంలో గల మైనారిటీ వసతి గృహంతో పాటు రాకాసిపేట, ఇతర వసతి గృహలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహల్లో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. వసతి గృహలలో పరిసరాల పరిశుభ్రతను తప్పకుండా పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత విద్యార్థులను ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహల వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ:మండలంలోని బాలబాలికలు చదువుచున్న గురుకుల హాస్టళ్లను మండల స్థాయి అధికారులు సోమవారం ఆక స్మికంగా తనిఖీలు నిర్వహించారు. బాలికలు ఉండే కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఎంఈవో రాములు, మహాత్మ జ్యోతిభ పూలే బీ.సీ గురుకుల బాలిక పాఠశాలను తహసీల్దార్ రవీందర్‌రావు తనిఖీలు నిర్వహించారు. జిల్లాకలెక్టర్ ఆదేశానుసారంగా హాస్టళ్లను సందర్శించి పలు సూచనలు చేశారు. కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాలల్లో వంట గది,నిత్యవసర సరుకులు గదితో పాటు వివిధ గదులను, టాయిలెట్ గదులను, వాష్‌రూంలను ఎంఈవో రాములు క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ఇన్‌చార్జీ పర్వీన్‌బేగంతో ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు ఉపయోగించే ప్రతి గదిని వాష్‌రూంలతో పాటు టాయిలెట్ గదులను హైజెనిక్ గా నిర్వహణ చేయాలని రాములు సూచించారు. ఎలాంటి దుర్వాసన రాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్నానాల గదులు 20 ఉంటే కేవలం ఎని మిది మాత్రమే పనిచేస్తున్నాయని ఎంఈవో జిల్లా కలకెక్టర్‌కు నివేదిం చినట్లు సమాచారం..గిరికొండలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీవో తారచంద్, మోడల్ స్కూల్ హాస్టల్‌ను ఎంపీడీవో మనోహర్ రెడ్డి తనిఖఖీలు చేశారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సోమవారం తహసీల్దార్ గంగాధర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సబిత రాణి తదితరులున్నారు.

మోస్రా: చందూర్ మండల కేంద్రంలోని మైనారిటీ పాఠశాల, జూనియర్ కళాశాలలో మోస్రా ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భోజనశాలలో గల వంట సామాగ్రి, కూరగాయలు, తాగునీరు, కుళాయి, ట్యాంక్‌లను, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు నూతన దుప్పట్లు ఇవ్వాలని, దోమల నివారణ చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం భోజనం చేసి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్‌వైజర్ సాయమ్మ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలోని వసతిగృహాలను మండల విద్యాధికారి రాజ గంగారాం సోమవారం తనిఖీ చేశారు. వంటకు వాడుతున్న సామాగ్రి, కూరగాయలు, నాణ్యతతో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. వంటలు వండే గదుల్లో వసతిగృహల్లో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లల వ్యక్తిగత పరిశుభ్రతపై నిత్యం దృష్టి సారించాలని వార్డెన్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామ్‌సుందర్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి, వార్డెన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కేజీబీవీలో వంటశాలను పరిశీలిస్తున్న ఎంఈవో రాజగంగారాం

ఏర్గట్ల: మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశా లను సోమవారం పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు సంబంధించిన గదులను పరిసరాలను, వంట గదిని పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని ఎస్‌వో సంధ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పండరి, కల్పన, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

భవనం ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ


జాన్కంపేట్‌లో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

వేల్పూర్, నవంబరు25(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండలం జాన్కం పేట్ గ్రామంలో సర్వే సంఘం భవనం ప్రహరీ నిర్మాణానికి సో మవారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. బాల్కొండ ని యోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ సహకారంతో ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరుయ్యాయని, ప్రహరీ నిర్మాణ కోసం అవసరమైతే మరో రూ.3లక్షల మంజూరుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు జెమ్స్ గంగారెడ్డి సౌడ శ్రీనివాస్, వినోద్‌రెడ్డి, రంగు కిశోర్‌గౌడ్, పట్కారి వినోద్, సర్వ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

ఖిల్లా నవంబరు25(ఆంధ్రజ్యోతి):జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలోని మూడోటౌన్ పరిధిలోని నాందేవ్‌వాడలో సోమవారం జరిగింది. నాందేవ్‌వాడకు చెందిన మంత్రి రూపెష్ అనే వ్యక్తికి 15ఏళ్ల కితం వివాహం జరిగింది. అ యితే మద్యానికి బానిసైన ఆయనను భార్య వదిలి వేయడంతో మనస్థాపానికి గురయి ఈనెల 24న గుర్తు తెలియని మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి మమత ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యు.మహేష్ తెలిపారు.

రేపు వాహనాల వేలం

ఆర్మూర్‌టౌన్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఈనెల 27న వాహనాల వేలం నిర్వహిస్తున్నట్టు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ స్టివెన్సన్ తెలిపారు. ఎన్‌డీపీఎస్ కేసులలో పట్టుబడిన ఒక ఆటో, రెండు స్కూటర్‌లను బుధవారం ఉదయం 11గంటలకు వేలం నిర్వహిస్తున్నామని, వేలంలో పాల్గొనే వారు 25శాతం అప్సెట్ అమౌంట్ జమ చేసి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కేసు

ఖిల్లా, నవంబరు25(ఆంధ్రజ్యోతి):నగరానికి చెందిన ఖాసీం అనే న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కేసునమోదు చేసినట్లు రెండో టౌన్ ఎస్ఐ యాసర్‌అరాఫత్ తెలిపారు.ఆస్తివిషయంలో జరిగిన ఘర్షణలో న్యాయవాదిపై అర్బర్‌ఖాన్, ముజాహిద్‌ఖాన్, ముజఫర్ ఖాన్‌లపై న్యాయవాది కుమారుడు ఖలీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు చెప్పారు.

ఏర్గట్ల పీఆర్టీయూ నాయకులకు కీలక పదవులు

ఏర్గట్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిఆర్టీయూ నాయకులకు కీలక పదవులు దక్కాయని పిఆర్టీయూ మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్ తెలి పారు. అందులో భాగంగా తాళ్లరాంపూర్ పాఠశాలకు చెందిన గటాడి భాస్కర్‌కు రాష్ట్ర అసోసియేట్ పదవి, అలాగే ఏర్గట్ల పాఠశాలకు చెందినకే రాజేందర్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు భాస్కర్, కిషన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

ఏర్గట్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బద్దం లింగారెడ్డి తల్లి గంగవ్వ ఇటీవలే మృతి చెందగా సోమవారం రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రేండ్ల రమేష్, రొక్కిడ సంజీవ్, రాకేష్, మునీర్‌లు పాల్గొన్నారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

ఆర్మూర్‌టౌన్, నవంబరు25(ఆంధ్రజ్యోతి)పట్టణంలోని నల్లపోచమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి సర్వసమాజ్ ప్రజా ఐక్య సమితి ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ ప్రజా ఐక్య సమితి అధ్య క్షుడు ఆకుల రాజు, కార్యదర్శి కర్తన్ దినేష్, సదర్లు మహేష్, బాచవల్ రెడ్డిప్రకాష్, చిట్టి శ్రీనివాస్, దోడ్ల గోపాల్, సిద్దపురం లింగన్న,సర్వసమాజ్ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జూనియర్ మహిళ హ్యాండ్‌బాల్
క్రీడాకారులకు శిక్షణ శిబిరం


ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఆర్మూర్‌రూరల్, నవంబరు25(ఆంధ్ర జ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో సోమవారం రాష్ట్రస్థాయి జూనియర్ మహిళ హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో మేళకువలను నేర్చుకున్న క్రీడాకారులు ఈనెల 29వ తేదీ నుంచి ఆర్మూర్‌లో జరగనున్న 46వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడు గంగామోహన్‌చక్రు, ప్రధానకార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌడ సురేష్, హ్యాండ్‌బాల్ సంఘం కోశాధికారి గటడి రాజేష్, వ్యాయమ ఉపాధ్యాయులు శ్యామ్; రమణ, నరేందర్, నాగేష్, సునీత, మాధురిలు పాల్గొన్నారు.

నేడు నవీపేటలో సుదర్శన్‌రెడ్డి పర్యటన

నవీపేట,నవంబరు25(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డిలు తెలిపారు. నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ, కమలాపూర్‌లో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజతో పాటు మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పీఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐకి చెందిన 85.50లక్షల నిధులతో చేపట్టే అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

జనావాసాలకు దూరంగా పొగాకు
బట్టీలను ఏర్పాటు చేసుకోవాలి

రెంజల్,నవంబరు25(ఆంధ్రజ్యోతి):జనావాసాల మధ్య ఉన్న పొగాకు బట్టీలను తొలగించాలని గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని కందకుర్తి గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న పొగాకు బట్టిలను పరిశీలించారు. గ్రామంలో పొగాకు కాల్చడం వల్ల ఏర్పడే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, గ్రామస్థులు ఖలీద్, పీరాజ్ తదితరులున్నారు.

షాట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఆర్మూర్‌టౌన్, నవంబరు25(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని చిన్న బజార్ కర్తన్ మినాజీగల్లీలో షాట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. ఇంటి యజమాని దొండి స్వామి ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజుకు చెందిన ఇంటికి షాట్‌సర్క్యూట్ జరిగిన ప్రమాదంలో సరుకులు పూర్తిగా కాలిపోయాయి. అలాగే ఇంటి పైకప్పు నిప్పు అంటి కూలిపోయింది. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమా చారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సై ఇంద్రకరణ్‌రెడ్డిలు సంఘటన స్థలాన్ని పరిశీలిం చారు. సుమారు రూ.8లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు.


షాట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన ఇల్లు

చలి నేస్తాలు



• నగరంలో ఏర్పాటు చేసిన ఉన్ని దుస్తుల దుకాణాలు



ఉన్ని దుస్తులకు గిరాకీ!

• జిల్లా వ్యాప్తంగా వణికిస్తున్న చలి • పడిపోతున్న ఉష్ణోగ్రతలు • వెచ్చని దుస్తులను ఆశ్రయిస్తున్న ప్రజలు



జిల్లాలో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. రాత్రి వేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో జనాలు వణికిపోతున్నారు. వారం రోజులుగా చలి తీవ్రత పెరగడంతో ఉదయం వేళ బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. చలి పంజా నుంచి రక్షణ పొందేందుకు ఉన్ని దుస్తులను ఆశ్రయిస్తున్నారు. స్వెటర్లు, రగ్గులను కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా ఉన్ని దుస్తులకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. నగరంలోని ఖలీల్‌వాడి, గంజి కమాన్ వద్ద గల ఉన్ని దుస్తుల దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ప్రజల కొనుగోళ్లతో ఉన్ని దుస్తుల షాపులు కిక్కిరిసిపోతున్నాయి. మఫ్లర్లు, క్రాఫ్స్, స్వెటర్స్ చేతి గ్లౌజులు, సాక్స్ కొనుగోలు చేస్తున్నారు. చిన్న పిల్లలకు హెడ్‌బ్యాన్స్ స్వెటర్లు కూడా కొనుగోలు చేస్తున్నారు. రూ.50 నుంచి రూ.500 వరకు ఉన్ని దుస్తులు అందుబాటులో ఉన్నాయి. టిబెట్‌కు చెందిన పలువురు నగరంలోని గంజ్ కమాన్ వద్ద దుకాణాలను ఏర్పాటు చేశారు. మంకీ క్యాప్‌లు, జర్కిన్స్ ఉన్ని దుప్పట్లు, రగ్గులు, శాలువాలు అమ్మకాలు చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)





జర దేఖో



గుడిమెట్ సమీపంలో మొరం తవ్వకాలు చేస్తున్న దృశ్యం

అర్ధరాత్రి మొరం తవ్వకాలు!

• గాంధారిలో యథేచ్ఛగా మొరం అక్రమ దందా
• పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు

గాంధారి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అక్రమార్కుల ఆగడాలతో ప్రకృతి సంపద కనుమరుగవుతోంది. మారుమూల ప్రాంతాల్లోనే కాకుండా మండలంలో ఉండే గుట్టలను తవ్వేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. నిలదీస్తే అభివృద్ధి అంటూ సమాధానం చెబుతున్నారు. గాంధారి మండల కేంద్రంలో ఏకంగా రాత్రి వేళల్లోనే దర్జాగా టిప్పర్లతో మొరాన్ని మండలం దాటించేస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రకృతి సంపదను అక్రమార్కులు కొల్లగొడుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

గుట్టుగా మొరం దందా

గాంధారి మండలంలో ఎర్రటి మొరం ప్రకృతి సుందరంగా ఉంటుంది. ఇలాంటి గుట్టలు ఎక్కువగా గాంధారి మండలంలోనే ఉన్నాయి. ఇలాంటి ప్రకృతి సంపదను గతంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వెంచర్లకు, చుట్టు ప్రక్కల ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం మరో అడుగు ముందుకు వేసి అక్రమంగా రాత్రి వేళలో స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు టిప్పర్ జేసీబీలతో తవ్వకాలు జరిపి ప్రైవేట్‌గా అమ్మకాలు జరుపుతున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

అనుమతి లేకుండానే

గ్రానేట్, కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు గనులశాఖ నుంచి అనుమతి తప్పనిసరి. వీటితో పాటు రెవెన్యూ భూగర్భ జలశాఖ, నీటిపారుదలశాఖ, వ్యవసాయ తదితర శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ ఇవ్వన్నీ పట్టించుకోకుండా ఇష్టారీతిన గుట్టలను గుట్టుగా మాయం చేస్తున్నా.. అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు.



మండల కేంద్రంతో పాటు మండలంలోని గుజ్జల్ తండా, బీర్మల్‌తండా, నేరల్‌తో పాటు చాలాగ్రామాలలో మొరం తవ్వకాలు జోరుగా జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

మొరం తవ్వకాలకు అనుమతులు లేవు..

: రవి, డీటీ, గాంధారి

మండలంలో ఎవరైనా అక్రమంగా మొరం తవ్వినా.. విక్రయించినా చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ తరఫున అనుమతులు లేవు. తవ్వకాలు జరుపుతున్నట్లు మా దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

భక్తి



వైభవంగా శివపార్వతుల కల్యాణం

బాన్సువాడ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. జపాల చంద్రశేఖర శర్మ, పురుషోత్తమ శర్మలు కల్యాణ క్రతువును చేపట్టారు. కళ్లకు కట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





• మెండోరలో సంచరిస్తున్న వానర సైన్యం

కోతులు, కుక్కలతో బెంబేలు!



• రోడ్లపై వీధికుక్కల స్వైరవిహారం

- ఓ పక్క వీధికుక్కలు.. మరో పక్క వానర సైన్యం
- గ్రామాల్లో కుక్కల స్వైర విహారం
- ప్రజలను గాయపరుస్తున్న కోతులు
- ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న జనాలు
- అధికారులు పట్టించుకోవాలని కోరుతున్న గ్రామస్థులు

మెండోర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో రోజురోజుకూ తీవ్రతరమవుతున్న కోతులు, వీధి కుక్కల బెడదతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఓ పక్క కుక్కలు.. మరో పక్క వానర సన్యం సంచారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇళ్లలోకి సైతం వస్తూ నానా హంగామా సృష్టిస్తున్నాయి. ఇంటి ముందు కుక్కలు కనిపిస్తే హడలిపోతున్నారు. ఇటీవల పలువురిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. కోతులు, కుక్కలు రోడ్డుపై వెళ్లే వాహనదారుల వెంట పడుతున్నాయి. వాటిని తప్పించుకునే క్రమంలో వాహనం అదుపుతప్పి కింద పడుతున్నారు. కుక్కలు మనుషులతో పాటు పశువులను కూడా గాయపరుస్తున్నాయి. ఇళ్లలో పెంచుకున్న పెరటి కోళ్లను వెంటపడి తింటున్నాయి. కోతులు, కుక్కలతో నిత్యం సమస్యలు ఎదురవుతుండడంతో యాజమానులు ఇంటి ఎదుట రక్షణ కోసం కర్రలు పట్టుకొని కూర్చునే పరిస్థితి నెలకొంది.

నిత్యం కుక్కలు, కోతుల దాడిలో గాయాలు

మండలంలో నిత్యం ఏదో ఒక చోట కుక్కలు, కోతుల దాడిలో గాయపడుతున్న ఘటనలు ఉన్నాయి. అయినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల మెండోర మండల కేంద్రంలో ఒక్క రోజే కుక్కలు 12మందిని తీవ్రంగా గాయపరిచాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉండడంతో చికిత్స అందించారు. అదే సకాలంలో వైద్యం అందకుంటే గాయపడ్డ వారి పరిస్థితి ఏంటని మండల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకునే వారులేరని వాపోతున్నారు. అధికారులు స్పందించి వీధికుక్కల బెడద తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కల బెడదతో హడలిపోతున్నాం..

: గుర్రం రమేష్, మెండోర



గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైంది. వీధివీధికి కుక్కలు విపరీతంగా పెరగడంతో గ్రామంలో తిరగాలంటేనే భయంగా ఉంది. ఏ వీధికి పోయినా.. కుక్కలు మీదకు వస్తుండడంతో హడలిపోతున్నాం. వాహనం మీద వెళ్లేటప్పుడు దాడి చేస్తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి వాటిని గ్రామం నుంచి పంపించి వేయాలి.

కోతుల సంచారంతో ఇబ్బంది పడుతున్నాం..

: కండెల సాయి, మెండోర



గ్రామాల్లో కోతుల సంచారం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రతీ వీధిలో పెంకుటిళ్ల మీద ఉండి పెంకులు తీసేస్తూ.. నానా అలజడి సృష్టిస్తున్నాయి. ఇంట్లో చొరబడి ఆహార పదార్థాలను మొత్తం ఎత్తుకెళ్లి దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి కోతులను అడవిలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి.



'ఆంధ్రజ్యోతి' పరిశీలన



• కారేగాంలో తూకం వేసిన ధాన్యాన్ని లారీలోకి ఎక్కిస్తున్న బిహారీ హమాలీలు

జిల్లాలో బిహారీ హమాలీలు

- ఏటా లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తూకం వేస్తున్న కూలీలు
- వరి నాట్లలో సైతం వారే అధికం
- నెలకు రూ. 40వేలకు పైగా సంపాదిస్తున్న బిహారీలు



కోటగిరి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వరినాట్లు మనమే వేసుకునే వాళ్లం. ఇప్పుడు ఇతర రాష్ట్రాల కూలీలు వచ్చి నాట్లు చేస్తున్నారు. ఇంతకు ముందు మన ఊరి కొనుగోలు కేంద్రంలో స్థానికులే తూకం వేసేవారు. ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా బిహారి హమాలీలే కనిపిస్తున్నారు. కాంటా నుంచి బస్తాలను లారీల్లోకి ఎక్కించే వరకు వారు చెమటోడుస్తున్నారు. మన వారు ఉపాధి కోసం గల్ఫ్‌తో పాటు ముంబాయి లాంటి మహానగరాలకు వలస వెళ్తుంటే, ఇతర రాష్ట్రాల వారు డబ్బులు సంపాదించుకునేందుకు ఇక్కడికి వలస వస్తున్నారు. చాకచక్యంగా పనులు చేస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నారు.

వారు లేనిదే తూకం లేదు!

ఉమ్మడి జిల్లాలో ఏడేళ్లుగా బిహారీ హమాలీలే కొనుగోలు కేంద్రాలల్లో పని చేస్తున్నారు. రెండు నెలలు ఇక్కడ పని చేసి ఒక్కొక్కరు లక్షకు పైగానే సంపాదించుకున్నారు. పనిలో నైపుణ్యం ఉండడంతో పాటు తూకం వేయడం, బస్తాలను లారీలోకి ఎక్కించడం వంటివన్నీ చకచక చేసేస్తుంటారు. వరి దిగుబడులు పెరిగి స్థానికులు కాంటాల నిర్వహణ పనులకు ముందుకు రాని ప్రస్తుత తరుణంలో బిహారిలు రాకుంటే పరిస్థితి ఎలా ఉండేదని ఆందోళన రైతుల్లో కలుగుతోంది. ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో 80 శాతానికి పైగా హమాలీలు బిహారీలే కనిపిస్తున్నారు. అక్కడక్కడ ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా నుంచి ఈ పనుల కోసం వస్తున్నారు.

మూడు నెలలు కష్టపడి..

ఉమ్మడి జిల్లాలో వరికోతలు ముందుగానే వస్తాయి. బిహార్ నుంచి వచ్చే హమాలీలు ముందుగా ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ ప్రాంతానికి తరలివస్తారు. ఆరు, ఏడుగురు సభ్యులుగా ఒక జట్టుగా వచ్చి రాత్రి, పగలు కష్టపడతారు. పని ప్రదేశంలో ఉంటూ వారే వంట చేసుకుంటూ వీలైనంత ఎక్కువ సమయం తూకం వేస్తూనే ఉంటారు. మా వద్ద వ్యవసాయ పనులు చేసుకుని తర్వాత ఇక్కడికి వస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం కన్కల్ గ్రామంలో ఇక్కడి కూలీలతో సమానంగా బిహారీ హమాలీలు పనిచేస్తున్నారు. ఆరుగురు హమాలీలు గ్రామంలో ఉంటూ హమాలీ పనుల్లో నిమగ్నమైనట్లు, ఇక్కడ సంపాదించిన డబ్బు వచ్చే నెలలో తమ ఇళ్లకు పంపిస్తామని హా తంగల్ మండలంలోని కారేగాం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పని చేస్తున్న కున్‌కున్ అనే కూలీ తెలిపారు. హమాలీతో పాటు వరినాట్లు వంటి పనులు చేస్తామన్నారు.

హమాలీ పనులపై స్థానికుల వెనకడుగు

గ్రామాలల్లో ఒకప్పుడు స్థానిక యువకులు, రైతులు హమాలీ పనులు చేసేవారు. ఇప్పుడు తమకు గిట్టుబాటు కావడం లేదని వెనకడుగు వేస్తున్నారు. ఒక్కో బిహారి హమాలీ మూడు నెలలు ఇక్కడ పనిచేసి లక్షకు పైగా సంపాదిస్తున్నారంటే వారి కష్టాన్ని అర్థం చేసుకోవచ్చు.

రైస్‌మిల్లుల్లో బిహారీ హమాలీలకే ప్రాధాన్యం

ఉమ్మడి జిల్లాలో వందలాది రైస్‌మిల్లులు ఉన్నాయి. ఏ రైస్‌మిల్లులో చూసినా బిహారీ హమాలీలే కనబడుతుంటారు. సీజన్‌లో రాత్రనక.. పగలనక హమాలీ పని చేస్తూ సంపాదిస్తున్నారు. బియ్యం బస్తాలను సైతం లారీలల్లో తరలించడం వీరికే సాధ్యమవుతోంది. పనిని బట్టి వీరికి హమాలీ చెల్లింపులు కొనసాగుతున్నాయి.

నెలకు రూ.40వేలకు పైగా ఆదాయం

: కున్‌కున్, బిహారి హమాలీ



రెండు నెలల క్రితం బిహార్ నుంచి ఇక్కడికి వచ్చాను. నాతో పాటు 10మంది ఇక్కడే ఉండి హమాలీ పని చేస్తున్నాం. రోజుకు వెయ్యి నుంచి రూ.1500చొప్పున నెలకు రూ.40వేలకు పైగా సంపాదించుకుంటున్నాం. మా ప్రాంతంలోనూ వ్యవసాయ పనులు పూర్తి కాగానే ఇక్కడికి వచ్చి పని చేసుకుంటూ సంపాదించుకుంటున్నాం. సీజన్ ముగిసిన వెంటనే వరినాట్లు ప్రారంభమవుతుంటాయి. వరినాట్లలలో ఎకరానికి 4వేల చొప్పున తీసుకుని సమానంగా పంచుకుంటాం. బిహార్‌తో పోలిస్తే ఇక్కడ మాకు చేతినిండా పని దొరుకుతోంది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయాధికారి వరప్రసాద్

స్త్రీలను గౌరవించడం ప్రతీ ఒక్కరి బాధ్యత

కామారెడ్డి టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్త్రీలను గౌరవించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయాధికారి సీహెచ్ వీ.ఆర్.ఆర్ వరప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ స్త్రీహింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వర్డ్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గృహహింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఆత్మన్యూనతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. వీటన్నింటినీ అరికట్టేందుకు ప్రతీఒక్కరు తమ వంతు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయయాధికారులు సుధాకర్, దీక్ష, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, జిల్లా కోర్టు సూపరింటెండెంట్ వెంకట్‌రెడ్డి, భుజంగరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠ



తాడ్వాయిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ప్రతిష్ఠించిన దృశ్యం

తాడ్వాయి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు లక్ష్మణరావు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా బీబీ పాటిల్ సోదరుడు రామ్‌పాటిల్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆర్య క్షత్రియ సభ్యులు తెలిపారు. అనంతరం ఆర్య క్షత్రియ బంధువులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశానికి ఆదర్శమని అఅన్నారు. అనంతరం అతడు చేసిన వీరోచిత పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య క్షత్రియ బంధువులు శ్యామ్‌రావు, మనోహర్‌రావు, బాలకిషన్‌రావు, భరత్, సుధాకర్‌రావు, వెంకటరావు, రవీందర్‌రావు, నర్సింలు, సంతోష్‌రెడ్డి, ఆనంద్‌రావు, బాపూరావు, మోహన్‌రావు, సంజీవులు, ఆయా గ్రామాల ఆర్య క్షత్రియ బంధువులు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి జాతీయ సాధన సర్వే

కామారెడ్డి టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 4 న జిల్లా వ్యాప్తంగా 3, 6, 9 తరగతుల విద్యార్థులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహించనున్నామని డీఈవో రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనడానికి జిల్లా వ్యాప్తంగా 150 ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా బీఈడీ, పీజీ చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేశామని వీరికి ఈ నెల 26,28 తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 92 మంది పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి, మాక్ టెస్ట్ పేపర్‌లను విశ్లేషణ చేయించి మాడల్ పేపర్లను, క్వశ్చన్ బ్యాంకులను విస్తృతంగా ప్రాక్టీస్ చేయించి విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి మన జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపాలని సూచించారు.

కుల గణన ఆన్‌లైన్ సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న మండల అధికారులు

తాడ్వాయి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా చేసిన ఆర్థిక సామాజిక కుల గణన సర్వేను అధికారులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్న కార్యక్రమాన్ని సోమవారం మండల అధికారి సయ్యద్ సాజీద్ అలీ పరిశీలించారు. అనంతరం మాట్లడుతూ ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. ఆన్‌లైన్ చేసిన తరువాత ఎటు వంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏఐసీసీ భవన్‌లో జాతీయ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



ఏఐసీసీ భవన్‌లో జాతీయ అధ్యక్షున్ని కలిసిన జిల్లా, మండల నాయకులు

తాడ్వాయి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలోని ఏఐసీసీ భవన్‌లో జాతీయ అధ్యక్షుడు రాజేష్ లిలోతియాని ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య, ఎస్సీ విభాగం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కుమార్, తాడ్వాయి మండల ఉపాధ్యక్షుడు గైని శివాజీలు కలిశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు రాజేష్ లిలోతియాని మాట్లాడుతూ నవంబర్ 26 నాడు జరిగే రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుంచి ఎంత మంది వచ్చారని ఆరా తీయడం జరిగింది. అదే విధంగా దళిత విభాగంలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం తప్పకుండా న్యాయం చేస్తారని తెలియజేశారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బంటు రమేష్

సదాశివనగర్, నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి): హైదరాబాద్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలల సింహగర్జన జిల్లా ఇంచార్జ్ బంటు భూమేష్ తెలిపారు. కామారెడ్డి జిల్లా మాలలు,మాల ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, మహిళలు, డాక్టర్‌లు తదితరులు అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయంలో రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో తగిన రిజర్వేషన్ కల్పించే గుర్తింపు పొందేలా చేసేందుకు ప్రభుత్వానికి తెలిసేలా మహాసింహగర్జనను విజయవంతం చేయాలన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు బోనస్

● ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు పోచారం

బాన్సువాడటౌన్, నవంబరు 25: దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 500 రూపాయల బోనస్ అందిస్తోందని బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ మండలంలోని నాగారం , కొల్లూరు గ్రామాలలో జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో 120 ఫంక్షన్ హాల్‌లను నిర్మించడం జరిగిందని , ప్రజలు వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాగారం , కొల్లూరు గ్రామాలలో సీఆర్ఆర్ నిధుల కింద 50 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కొల్లూరులో 50 డబుల్ బెడ్రూంలు , 40 లక్షలతో ఫంక్షన్ హాలు పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజల మధ్య కొంతమంది చిచ్చు పెట్టడానికి వర్గాలుగా విభజిస్తున్నారని ప్రజలు ఐక్యతతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ ఉన్నారు.



బరంగేడ్గిలో రోడ్డు పనులకు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బరంగేడ్గిలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

బీర్కూర్: మండలంలోని బరంగేడ్గి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేశారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి బరంగేడ్గి గ్రామానికి చేరుకున్నారు. ఆయనతో కలిసి కోటి 70 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇళ్లు కట్టుకునే వారు దరఖాస్తు చేసుకుంటే ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ లత, ఎంపీడీవో భారతి, ఎంపీవో మహబూబ్ పాల్గొన్నారు.

డోంగ్లి మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



కుర్ల గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): డోంగ్లి మండలంలో జుక్కల్ ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు సోమవారం భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు వేయడమే లక్ష్యంగా ప్రతీ గ్రామంలో రోడ్లు వేయడానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు తెలిపారు. కుర్లా గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. అదే విధంగా ధోతి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లకు మోక్షం కలిగిందని గుర్తు చేశారు. రాబోయే తొమ్మిది రోజుల పాటు రాష్ట్రమంతా ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాలు జరపడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో బాన్సువాడ విద్యార్థుల ప్రతిభ



క్రీడాపోటీల్లో పతకాలు సాధించిన బాన్సువాడ విద్యార్థులు

బాన్సువాడటౌన్, నవంబరు 25: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన వివిధ క్రీడాపోటీల్లో బాన్సువాడ పట్టణంలోని రిపుల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటారు. అండర్ - 10 బాలుర విభాగంలో 100 మీటర్స్ రన్నింగ్‌లో మూడ్ విరాట్ బంగారు పతకాన్ని , లాంగ్‌జంప్‌లో కాంస్యపతకాన్ని సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యాడు. అదేవిధంగా బాలికల విభాగంలో 100 మీ. రన్నింగ్ , లాంగ్‌జంప్‌లో దొడ్ల విహానారెడ్డి రజతం సాధించగా , జాదవ్ లోకేశ్ జావెలిన్ త్రో లో కాంస్య పతకం సాధించాడు. వీరిని పాఠశాల యాజమాన్యం , ప్రధానోపాధ్యాయులు , సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా శిక్షణ ఇచ్చిన పీఈటీ రంజిత్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

సింగిల్ విండోలకు ఎలక్ట్రానిక్ కాంటాల పంపిణీ



భిక్కనూరు మార్కెట్ కమిటీలో కాంటాలను అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని విండోలకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎలక్ట్రానిక్ కాంటాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలోనే దాన్యాన్ని విక్రయించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఇలీయాస్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్ర కాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని, సన్నరకం దాన్యానికి మద్దతు ధరతో పాటుగా క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



జంగంపల్లి కస్తూర్బా పాఠశాలలను తనిఖీ చేస్తున్న ఎంఈవో

భిక్కనూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భిక్కనూరు ఎంఈవో రాజ్‌గంగారెడ్డి అన్నారు. సోమవారం భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ, స్కోతిబా పూలే పాఠశాలలను ఎంఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికను, తరగతి గదులు, వంటగదిని పరిశీలించారు. ఈ మేరకు ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు ..

రాజంపేట,నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ అనిల్ తెలిపారు. సామాజిక, ఆర్థిక సర్వే పూర్తిచేసి ఆన్‌లైన్‌లో త్వరగా నమోదుచేయాలని, కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓరఘురాం, ఏవో శృతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కాలభైరవ స్వామి జన్మదిన మహోత్సవాలు

రామారెడ్డి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ఇసన్నపల్లి-రామారెడ్డి మండల కేంద్రంలో వెలసిన కాలభైరవ స్వామి ఆలయ జయంతి మహోత్సవాలకు కృషి చేసిన అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులకు ఆలయ ఈవో బుర్ల ప్రభు రామచంద్రం గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 20 నుంచి 24వ తేది వరకు జన్మదిన ఉత్సవాలు కొనసాగాయన్నారు. ఆలయ ఉత్సవాలు అందరి సహకారంతో జరగడం చాలా సంతోషంగా, ఆనందంగా నిర్వహించామని పేర్కొన్నారు.

హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో

దోమకొండ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని బీసీ హస్టల్‌ను సోమవారం రాత్రి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు హస్టల్‌ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని ఆదేశించారు. మరుగుతదొడ్లు, త్రాగునీరు, వసతిగృహంలో ప్రభుత్వం సమకూర్చిన సౌకార్యాలు పిల్లలకు కల్పించాలన్నారు. విద్యార్థులతో కలసి ఎంపీడీవో భోజనం చేశారు. కార్యక్రమంలో హస్టల్ వార్డెన్ స్వామి ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రామారెడ్డి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి ఎస్‌ఐ నరేష్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం పోలీసు కళాబృందం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు షీ టీమ్, సైబర్ క్రైమ్, ఏహెచ్‌టీయూ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. షీ టీమ్ సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు 100, 108, 1930, 181లకు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని వివరించారు. ఈ కార్య క్రమంలో ఏఎస్‌ఐ రవీందర్, కానిస్టేబుల్ చందు పాల్గొన్నారు.



మద్దికుంటలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి

కామారెడ్డిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కామారెడ్డి ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని మండలానికి ఒక మోడల్ స్కూల్‌ని తమ సొంత డబ్బులతో నిర్మిస్తామని చెప్పి సంవత్సరం దగ్గర పడుతున్న హామీలను నెరవేర్చడం లేదని అన్నారు. ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుచేయడానికి అనేక రకాల సౌకర్యాలు ఉన్న ఎమ్మెల్యే చొరవ చూపకపోవడం తగదన్నారు. వెంటనే ఎమ్మెల్యే తమ మేనిఫెస్టోలో చెప్పిన 150 కోట్లతో ఇచ్చిన హామీలను అమలుచేసి ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్ కార్యాచరణ కోసం బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలో కామారెడ్డిఎడ్యుకేషన్ అభివృద్ధికి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. కావున రాజకీయాలకతీతంగా ప్రతీఒక్కరు హాజరై అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో బీవీ ఎం రాష్ట్రకార్యదర్శి విఠల్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సందీప్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, జీవీఎస్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థిసంఘాలు

ఈ యాసంగిలోనైనా రైతుభరోసా అందేనా?

(5వ పేజీ తరువాయి...)

2.22 లక్షల మందికి గాను రూ.228.78 కోట్లు, 2020-21లోని వానాకాలం సీజన్‌లో 2.55 లక్షల మంది రైతులకు గాను రూ.257.27 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది. యాసంగిలో 2.61 లక్షల మందికి గాను రూ.259.87 కోట్లు, 2021-22లో వానాకాలం సీజన్‌లో 2.71 లక్షల మంది రైతులకు గాను రూ.259.87 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది. యాసంగిలో 2.81 లక్షల మందికి గాను రూ.260.39 కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించారు. 2022-23 వానాకాలం సీజన్‌లో 2,82,353 మంది రైతులకు రూ.254.05 కోట్ల రైతుబంధు నగదును రైతుల ఖాతాలో జమ చేయగా, యాసంగిలో 2,79,352 మంది రైతుల ఖాతాలో 252.76 కోట్ల నగదును రైతుల ఖాతాలో జమ చేశారు. 2023-24 వానాకాలంలో 2,99705 మంది రైతుల ఖాతాలో రూ.261.66 కోట్ల నగదును జమ చేశారు. యాసంగి సీజన్‌లో 3,15,994 మంది రైతులు రైతు భరోసా అర్హులుగా వ్యవసాయ, రెవెన్యూ శాఖలు గుర్తించాయి. వీరందరికీ రూ.261.84 కోట్లు ప్రభుత్వం రైతుభరోసా కింద రైతులకు అందజేయనుంది.

మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

● బీబీపేట మండలానికి చెందిన ముగ్గురి రిమాండ్
● హత్యచేసింది పాత నేరస్తులేనని డీఎస్పీ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు

కామారెడ్డిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలం కంచర్ల గ్రామంలో ఈ నెల 20 న జరిగిన మహిళ హత్యకేసును పోలీసులు ఛేదించారు. హత్యతో పాటు ఆమె మెడలో ఉన్న బంగారాన్ని దోచుకెళ్లిన సంఘటనపై సోమవారం కామారెడ్డి డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నాగేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామశివారులో ఈనెల 20న బల్లెముల సుగుణ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా నలుగురు వ్యక్తులు ఆమె తలపై కొట్టి హత్యచేశారని ఆమె మెడలో ఉన్న 3 తులాల బంగారు ఆభరణాన్ని దొంగిలించుకుని పారిపోయినట్లు తెలిపారు. హత్యజరిగిన రోజున మృతురాలి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని సీఐ సంపత్, ఎస్‌ఐ సాయికుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా బీబీపేట మండలం యాడారంకు చెందిన అల్లెపు మల్లయ్య, నవీన్, ప్రసాద్, సాలవ్వలు హత్యతో పాటు చోరికి పాల్పడినట్లు గుర్తించామని అన్నారు. ఇందులో మల్లయ్య ఆత్మహత్యచేసుకుని మృతి చెందాడని మిగిలిన నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు. వారి వద్ద నుంచి మూడు తులాల బంగారం, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గతంలో ఇదే రకమైన కేసుల్లో వీరు నింధితులుగా ఉన్నారని పలు కేసులుసైతం నమోదైనట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు

బీర్కూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ గ్రామ శివారులోని మంజీరా నది బ్రిడ్జిపై జరిగిన ప్రమాదంలో మూడేళ్ల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామానికి చెందిన సునీల్ కుమార్, పావని దంపతులు ఆదివారం బీర్కూర్‌లో బంధువుల ఇంట్లో శుభ కార్యానికి హాజరయ్యారు. సోమవారం మంజీరా నదిని చూసేందు కోసం కార్‌లో వెళ్లారు. బ్రిడ్జిపై కారు నిలిపి బయటకు దిగారు. శ్రీ హన్స్ కుడి వైపు డోర్ తీసి బయటకు వస్తుండగా వేగంగా వస్తున్న బైక్ బాలుడిని ఢీకొట్టింది. శ్రీ హన్స్‌పైకి ఎగిరి కింద పడ్డాడు. ఢీ కొట్టిన వారు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో బాలుడి తలకు, చెవికి, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని నిజామాబాద్‌ని ఆసుపత్రికి తరలించారు.

కామారెడ్డి పట్టణంలో రెండిళ్లలో చోరీ



ఇంట్లోని వస్తువులను చిందరవందరగా చేసిన దృశ్యం

కామారెడ్డిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో పక్కపక్కనే నివాసం ఉండే నర్సయ్యరాజు ఇళ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇరువురి ఇంటికి తాళం వేసిన వేరే ఊరికి వెళ్లడంతో ఆదివారం రాత్రి తాళం పగలగొట్టి ఇండ్లలో చోరికి పాల్పడినట్లు కాలనీవాసులు తెలిపారు. స్థానికులు ఇంటియాజమానులకు సమాచారం చేరవేయడంతో వారు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడాన్ని గమనించడంతో పాటు ఇంట్లోని బంగారు, వెండి అభరణాలు,నగదును ఎత్తికెళ్లినట్లు గుర్తించారు. అనంతరం కామారెడ్డి పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు.బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు.

కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య



శారద (ఫైల్)

ఎల్లారెడ్డి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి తండాకు చెందిన ధారావత్ శారదా (28) అనే మహిళ కొన్ని రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడు తూ ఉండేది. ఆదివారం శారద భర్త దేవి సింగ్ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇంట్లో ఉరి వేసుకుని ఉందని వెంటనే ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ అప్పటికే మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త దేవిసింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- దేవకి నందన వాసుదేవ
దర్శన్	- జీబ్రా
ప్రియా 35	- అమరన్
ప్రియా 70	- మెకానిక్ రాకీ

బాన్సువాడ

మహేశ్వర	- కంగువా
వెంకటేశ్వర	- అమరన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	160	200	220
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

